తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
బుధవారం
28 ఆగష్టు 2024
పేజీలు : 08

# భువనగిరి బస్టాండ్ లో దొంగలు



- బైకులు, పర్సులు, బంగారి ఆభరణాలు మాయం
- యదేచ్చగా పట్ట పగలే పట్టణ నడిబొడ్డున చోరీలు
- పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో ఉన్న బస్టాండే అడ్డా
- పోలీసులు అరికట్టడానికి తీసుకుంటున్న చర్యలు ఏవి?

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 27 (జనంసాక్షి):** జిల్లా కేంద్రమైన భువనగిరి బస్ స్టాండ్ లో దొంగతనాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. పట్టించుకునే నాధుడే లేడని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో ఉన్న బస్టాండ్ లో బైకులు, బంగారు ఆభరణాలు, పర్సులు ఇతర విలువైన వస్తువులను రోజువారీగా ఏదో ఒక చోరీలు జరుగుతున్నట్లు తెలుస్తుంది.ప్రముఖ పాత్రికేయుడు చోల్లేటి గోవర్ధన్ చారి మంగళవారం ఆగస్టు 27 మధ్యాహ్నం బస్టాండ్ వచ్చి టీఎస్ 05 ఈ హెచ్ 6435 తన బైకు ను బస్టాండు క్యాంటీన్ బయట నిలపదలు చేసి క్యాంటీన్ లో భోజనం ముగించుకుని బయటకు వచ్చే సరికల్లా తన బైకు కనిపించకపోవడంతో అయోమయంతో అందరిని వాకప్ చేసి చివరికి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆగస్టు 26 సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో పోస్ట్ కార్యాలయానికి ఉద్యోగి బందెల రాజు తన వాహనాన్ని బస్టాండ్లో నిలిపి పోస్ట్ సంచులను తీసుకోవడానికి ఫ్లాట్ ఫారం పై నిలబడి అనంతరం ఉత్తరాల సంచులను తీసుకొని తన బైక్ దగ్గరికి వెళ్లేసరికి ఏపీ 24 ఏఎల్4774 నెంబరు గల బైక్ మాయమైపోయిందని అన్ని వైపుల వెతికి గత్యంతరం లేక చివరికి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఇటీవల ప్రముఖ దినపత్రిక విలేఖరి తాళ్ల భాస్కర్ అత్యంత ముఖ్యమైన ఆధార్ ఐడి ఎటిఎం ఇతర ముఖ్యమైన కార్డు కలిగిన పర్సును బస్టాండ్ లోని హైదరాబాద్ ఫ్లాట్ ఫారం మీద తస్కరించబడింది అని ఫిర్యాదు చేశారు. గతంలో సామాజికవేత్త జర్నలిస్టు కొడారి వెంకటేష్ తన బైక్ వాహనం మాయమై మూడు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఎలాంటి సమాచారం లేదు ఫిర్యాదులు చేస్తున్న సమాచారం లేకుండా అంతవరకే మిగిలిపోతున్నాయి అనే ఆవేదన వినిపిస్తుంది.వీటితో పాటు అనునిత్యం ప్రయాణికుల దగ్గర నుంచి బంగారి ఆభరణాలు, గొలుసులు ,ఇతరత్న ముఖ్యమైన విలువైన వస్తువులు దొంగతనాలు జరుగుతున్న సందర్భాల లో ఫిర్యాదులు చేస్తూనే ఉన్నా అది ఫిర్యాదుల వరకే పరిమితం అవుతున్నాయి అంటున్నారు. ఇప్పటివరకు పోలీసుల నుంచి ఎటువంటి సమాచారం లేదు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారమే విమర్శ ఉంది. పట్టణ నడి బొడ్డున ఉన్న బస్టాండ్ కు ప్రధానంగా నాలుగు రహదారులు దొంగలకు అణువుగా వచ్చి పోయేందుకు వీలుగా ఉన్నట్లు తెలుస్తుంది. ఏదో ఒక దారి దొంగతనానికి అనువుగా మలుచు కుంటున్నారనేది అభిప్రాయం వినిపిస్తుంది. కూతవేటు దూరంలో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు చేసిన స్పందించే వారే కరువు దొంగతనాలు నిత్య కృత్యం ఇది భువనగిరి బస్టాండ్ తీరు జిల్లా కేంద్రం రాష్ట్ర రాజధానికి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న పట్టణం. బస్టాండ్ కుఅనునిత్యం సుమారు 700 పైగా బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. వ్యాపార, వాణిజ్య, ఉద్యోగ, విద్య ఇతరత్రాంశంలో వేలాదిమంది ప్రయాణాలు సాగిస్తుంటారు. స్థానికులు ఈ క్రమంలో తమ వాహనాలను బస్టాండ్ వెనకవైపులా నిలుపుదల చేసి తమ పనుల కోసం ఫ్లాట్ ఫారం పైకి పోయి వచ్చేసరికి మాయ మవుతున్నాయి అనే ఆవేదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికీ ప్రధానంగా విలేకరులు పోస్ట్ ఆఫీస్ ఉద్యోగి తోపాటు ఇతర ప్రైవేటు ఉద్యోగులు కు సంబంధించిన వాహనాలు పోతూనే ఉన్నా పోలీసులు పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. వీటికి తోడు ప్రయాణికుల ఆభరణాలు దొంగలు కొట్టివేయబడుతున్నారు ఇదంతా జరుగుతున్న పోలీసులు చోద్యం చూస్తున్నట్టుగానే విమర్శలు సైతం లేకపోలేదు. పోలీసులు బస్ స్టాండ్ లోఅవుట్ పోస్ట్ డ్యూటీకి వచ్చిన రోజు మాత్రమే దొంగతనాలు జరగవు మిగతా రోజు యధాతధంగానే దొంగతనాలు జరుగుతాయి అనే మాటలు సైతం వినిపిస్తున్నాయి. అసలు మూలం ఎక్కడ అనే ప్రశ్న అందరిలో మరోవైపు వలస కూలీలుగా వచ్చిన బిహారీలు ఒడిశా కు చెందిన వారు ఉపాధిని వెతుక్కుంటూ ఈ ప్రాంతానికి వేల సంఖ్యలో వచ్చిన వారు ఉన్నారని పనులు దొరకగా ఇలాంటి దొంగతనాలు పాల్పడుతున్నారేమో అని అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి ఏది ఏమైనప్పటికీ ఇంతవరకు ఎటువంటి ఆచూకీ లేక ఎవరు పట్టించుకోకపోవడం వాహనాలు పోతున్న అందరిలో ఆందోళన వ్యక్తం అవుతుంది .పోలీస్ వ్యవస్థ కట్టుదితమైన భద్రతా చర్యలు తీసుకోవాల్సిన ఉన్నప్పటికీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శ ఉంది ఏది ఏమైనప్పటికీ నిర్లక్ష్యం అనేది ప్రజల నుంచి వినపడుతున్న విమర్శ ప్రయాణికులు ప్రజలు ఆగ్రహం వ్యక్తం అవుతుంది.

## ఏజెన్సీ గ్రామాల్లో కొనసాగుతున్న వైద్య శిబిరాలు

### సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో



టేకులపల్లి, ఆగస్టు 27 (జనం సాక్షి): సీజనల్ వైరల్ ఫీవర్ టేకులపల్లి మండలంలో విజృంభిస్తున్న తరుణంలో మారుమూల ఏజెన్సీ గ్రామాలలో దూర ప్రాంతాలకు కూడా వెళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం చర్లపల్లి,జెత్యా తండా, పాత తండా, కుంటల్ల,సామ్య తండా,పెట్రాంచలక, ఎర్రాయిగూడెం,బోడు, బర్లగూడెం, మూడు తండా, ఏ కాలనీ తండా, బేతంపూడి, కొత్త తండా గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ శిబిరాలలో అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించి తగు చికిత్సను అందించి ఈ సీజన్లో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ, సూపర్వైజర్లు గుజ్జ విజయ, కౌసల్య,సింగ్ పోరండ్ల శ్రీనివాస్,నాగు బండి వెంకటేశ్వర్లు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ధరణి, అమూల్య,రుక్సానా, చందన శైలజ,ఏఎన్ఎంలు నాగలక్ష్మి, ఎల్లమ్మ,స్వప్న, సుజాత, సైదమ్మ,కళావతి,రమాకుమారి, వెంకటరమణ, అరుణాదేవి, లక్ష్మి,అనసూయ, అరుణకుమారి, ఆశా కార్యకర్తలు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా ద్వారా మతోన్మాదాన్ని పెంచుతున్న చర్యలకు వ్యతిరేకంగా పోరాడాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్**




ఖమ్మం, (జనం సాక్షి): దేశంలో మతోన్మాద శక్తులు సోషల్ మీడియాని వాడటం ద్వారా ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నాయని ప్రజల ఐక్యత కోసం మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా సోషల్ మీడియా వారియర్స్ పనిచేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవన్లో రెండో రోజు సిపిఎం సోషల్ మీడియా రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల్లో కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. సోషల్ మీడియా రాష్ట్ర బాధ్యులు పిట్టల రవి అధ్యక్షతన క్లాసులు జరిగినవి. దేశంలో కొన్నిమీడియా కొద్ది మంది చేతుల్లో బంధీగా మారిందని వాటిని ఉపయోగించుకొని పాలక పార్టీలు ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదని అన్నారు. సోషల్ మీడియా సామాన్య ప్రజల చేతుల్లో ఆయుధమని తమ సమస్యను వెలుగెత్తి చాటటానికి అభిప్రాయాలను పంచుకోవడానికి ప్రజా వేదిక ఉపయోగపడుతుందన్నారు. దాన్ని మతోన్మాద సంస్థలు విచ్ఛిన్నకర శక్తులు తమ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నవని అబద్ధ ప్రచారాన్ని తప్పుడు న్యూస్ వ్యాప్తి చేస్తున్నాయని ఆరోపించారు. వాటిని తిప్పి కొట్టి ప్రజల గొంతుగా సోషల్ మీడియా కార్యకర్తలు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా రాష్ట్ర బాధ్యులు జగదీష్, వై విక్రం, సుందర్ ,యాటలసోమన్న , శంకర్ ,నర్సిరెడ్డి, గొడుగు వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## అమెరికాలో స్విమ్మింగ్ పూల్‌లో పడి పాతర్లపాడు వాసి మృతి



అమెరికాలో చనిపోయిన పాతర్లపాడు వాసి ప్రవీణ్ విషయాన్ని కేంద్రమంత్రికి తెలియజేసిన సంకినేని ధైర్యంగా ఉండండి ప్రవీణ్ డెడ్ బాడీని తొందరలోనే గ్రామానికి తెప్పిస్తాం.అమెరికాలో చనిపోయిన పాతర్లపాడు వాసి ప్రవీణ్ తండ్రితో ఫోన్ లో మాట్లాడి ఓదార్చిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆత్మకూరు యస్ మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన తాప్సీ ప్రవీణ్ కుమార్ అమెరికాలో ప్రమాదవశాత్తు స్విమ్మింగ్ పూల్ లో పడి మృతి చెందడంతో తప్సీ ప్రవీణ్ డెడ్ బాడీని గ్రామానికి తీసుకురావడానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు కి తెలియజేసిన వెంటనే తక్షణమే స్పందించి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రులు బండి సంజయ్ తో ఫోన్ లో మాట్లాడి ఘటన వివరాలను తెలియజేసిన అనంతరం ప్రవీణ్ తండ్రీ నాగయ్యతో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్‌లో మాట్లాడుతూ మీరు బాధపడకండి... ధైర్యంగా ఉండండి డెడ్ బాడీని మీ గ్రామానికి తీసుకువచ్చే బాధ్యత మాది అని మాట ఇవ్వడం జరిగింది.

# కార్మిక రంగానికి సువర్ణ రాజు లేని లోటు తీర్చలేనిది

## సిఐటియు పట్టణ కన్వీనర్ ఎం బి నర్సారెడ్డి

భద్రాచలం, ఆగస్టు 27 (జనం సాక్షి):
పెయింటర్ రంగానికి ఆ సంఘం మాజీ అధ్యక్షులు సువర్ణ రాజు చేసిన సేవలు మరువలేనివని, సువర్ణరాజులేని లోటు సిఐటియుకి తీర్చలేనిదని సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి అన్నారు. అనారోగ్యంతో మంగళవారం మృతి చెందిన పెయింటర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు సువర్ణ రాజు మృతదేహానికి సిఐటియు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ పెయింటర్ల సంక్షేమం కోసం సువర్ణ రాజు అనేక రాజీలేని పోరాట నిర్వహించారని గుర్తు చేశారు. సువర్ణ రాజు తోపాటు తన సోదరుడు గుండ్ల బాబురావు సైతం సిఐటియు రంగానికి సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గడ్డం స్వామి, బండారు శరత్ బాబు, వై వి రామారావు, పారెల్లి సంతోష్ కుమార్, సిఐటియు నాయకులు జాకీర్ వేణు, శాఖ సభ్యులు పుణ్యవతి, గుండ్ల రాణి,



గణపతి అమ్మ, సూరమ్మ, సావిత్రమ్మ తోపాటు సిహెచ్ యు పెయింటర్స్ యూనియన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సువర్ణరాజు మృతదేహానికి నివాళులర్పించారు.

# తెలంగాణ శ్రీ చైతన్య యజమాన్యం శ్రీధర్‌ను తక్షణమే అరెస్టు చేయాలి

## రౌడీ మూకలు, తాగుబోతు గుండాలతో,బౌన్సర్ వ్యవస్థతో అణచివేసే కుట్రలు మానుకోవాలి

### పి డి ఎస్ యు ఖమ్మం ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ క్రాంతి జి మస్తాన్..

ఖమ్మం, (జనం సాక్షి):
పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని అధిక ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను రద్దు చేయాలని పి డి ఎస్ యు నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం మంచిర్యాల, కరీంనగర్ పిడిఎస్యు నాయకత్వంపై భౌతిక దాడికి పాల్పడుతూ నిర్బంధాన్ని చేయడాన్ని ఖండిస్తూ వారిని అరెస్టు ను వ్యతిరేకిస్తూ అక్రమంగా కేసులు పెట్టడాన్ని పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని వారు అన్నారు. తక్షణమే శ్రీ చైతన్య యజమాన్యం శ్రీధర్ ను అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా. పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ మాట్లాడుతూ ఆంధ్ర కార్పొరేట్ విద్యాసంస్థ శ్రీ చైతన్య పేరుతో తెలంగాణలో అక్రమంగా పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి వేలకోట్ల రూపాయల అవినీతి చేస్తున్న తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థలపై సీబీఐ,ఈడి తో విచారణ జరిపించాలని, అక్రమంగా జిల్లాల్లో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ





చట్టం అమలులో లేదని, విద్యాహక్కు చట్టం అమలు చేయడం లేదన్నారు. లక్షల రూపాయలను వసూలు చేస్తూ దానికి తగిన విధంగా విద్యార్థులకు విద్యను, హాస్టల్ సౌకర్యాన్ని ఇవ్వడం లేదని, ఇటీవలే అనేక జిల్లాల్లో హాస్టల్ లో ఉంటున్న విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేవని, కనీసం విద్యార్థులకు పెడుతున్న భోజనం నాణ్యంగా లేదని, హాస్టల్స్ లో ఉంటున్న విద్యార్థులు జైల్లో ఉన్నట్టు ఉంటున్నామని వాపోతున్నారన్నారు. ఇది వీళ్ళ ధనధాహానికి పరాకాష్ట అన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల అవినీతి, ధన దాహంపై ప్రత్యక్షంగా సీబీఐ, ఈడి, ఏసీబీ కూడా ఫిర్యాదు చేస్తామని, రెండు రోజుల్లో విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా కమిటీ సభ్యులు ఆర్కే అశోక్ రేవంత్ సోహన్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

## పిఆర్టియు టిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.రంగారావు

బోనకల్ ,ఆగస్టు 27 (జనంసాక్షి):
పి ఆర్ టి యు బోనకల్ మండల శాఖ ఆధ్వర్యం లో మంగళవారం మండలం లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల నుండి పి ఆర్ టి యు 2024 సంవత్సర సంఘ సభ్యత్వ నమోదు మరియు జనరల్ ఫండ్ క్యాంపెన్ కార్యక్రమాన్ని ఘనం గా చేపట్టినట్లు బోనకల్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కె.రామ్ మోహన్, బి.వెంకన్న తెలిపారు.మొదటిరోజు రావినూతల, జానకీపురం, బ్రాహ్మణపల్లి,కలకోట, మోట మర్రి,ఆళ్ల పాడు,బోనకల్,



చిరునోముల,ముష్టికుంట్ల తదితర పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల నుండి పి ఆర్ టి యు 2024 సభ్యత్వాన్ని చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే ఉపాధ్యాయులు ఎంతోకాలం గా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయ ప్రమోషన్స్,బదిలీలు చేపట్టడం హర్షించదగిన పరిణామమని పేర్కొన్నారు.ఇంకా ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని ,ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు అన్నింటిని భర్తీ చేయాలని అప్పటివరకు విద్యావలంటీర్ లను నియమించాలని,స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం తో పాటు ఉపాధ్యాయుల పైన కూడా ఉందని విద్యార్థుల సంఖ్యను పెంపునదించుకునేలా ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.బదిలీ అయిన ఎస్. జి. టి ఉపాధ్యాయులను తక్షణం రిలీవ్ చేయాలని,పెండింగ్ డి.ఏ లు 4 ఉండటం శోచనీయం అని పి .ఆర్. సి అమలు కావాల్సి సంవత్సరం దాటిపోయినా ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడం బాధాకరమని వెంటనే డి.ఏ లు విడుదల చేసి పి ఆర్ సి పై దృష్టిపెట్టాలని పేర్కొన్నారు. సి.పి.ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్.బ్రహ్మ రెడ్డి జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షులు సుజాత,జిల్లా బాద్యులు కొమ్ము.శ్రీనివాసరావు, సిహెచ్.రవి కుమార్, ఎ.కాంతారావు,నాయకులు టీ.స్వామి, సిహెచ్.కోటేశ్వరరావు, యం.వెంకటేశ్వరరావు,కొండల్, కె.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు



## ఆదివాసీ మహిళలు మార్కెటింగ్ అవకాశాలతో

# ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## ఐటీడీఏ పీఓ బి రాహుల్

భద్రాచలం, ఆగస్టు 27 (జనంసాక్షి)
దమ్మక్క జాయింట్ లయబిలిటీ గ్రూప్ ఆదివాసి గిరిజన మహిళలు, సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల ద్వారా స్వశక్తితో జీవనోపాధి పెంపొందించుకుంటున్న మహిళలు గృహ అవసరాలకు వస్తువులు తయారీకి వాడే ముడి సరుకులను సొంతంగా కొనుగోలు చేసి వాటిని బయట మార్కెటింగ్ చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఐటీడీఏ పి ఓ బి. రాహుల్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎం ఎస్ ఎం ఈ యూనిట్ ద్వారా సబ్బులు, షాంపూలు తయారు చేసే కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. షాంపులకు, సబ్బులకు వాడుతున్న ముడి పదార్థాల గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సబ్బులు షాంపూలు తయారు చేసి బయట మార్కెటింగ్ చేసుకోవడమే కాక ఆశ్రమ పాఠశాలలకు, గురుకులాలకు వసతి గృహాలకు సరఫరా చేయాలన్నారు. సబ్బుల్లో, షాంపూల్లో వాడే ముడి సరుకులు తక్కువ రేట్ లో మీరే కొనుగోలు చేసి ఆర్థికంగా లాభాలు గడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి యస్ఓ ఏడి అగ్రికల్చర్ భాస్కర్, డి ఎం జిసిసీ దావీద్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, రామ్ కుమార్, బేబీ రాణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

టేకులపల్లి, ఆగస్టు 27 (జనం సాక్షి): టేకులపల్లి మండల పరిధిలోని జెడ్ పి హెచ్ ఎస్ ముత్యాలం పాడు కాంప్లెక్స్ పరిధిలో పని చేసి పదోన్నతి, బదిలీ పై వెళ్లిన ముత్యాలంపాడు కాంప్లెక్స్ మాజీ ప్రధానోపాధ్యాయులు ఎం మంగీలాల్, సిహెచ్ మాధవి, ఎం పద్మ,ఇ రాజకుమారి, బి అరుణ బి రవి ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ పరిధిలో గల ఉపాధ్యయులందరూ కలిసి మంగళవారం ఘనంగా సన్మానం చేసి సత్కరించారు. ఈ సన్మానం కార్యక్రమానికి మండల విద్యశాఖ అధికారి ఠాగూర్ రాంసింగ్, మండల నోడల్ అధికారి ఆ. జగన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి రాంచందర్ సింగ్, అసిస్టెంట్ సెక్రటరీ జి మోతిలాల్, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బూర్గంపహాడ్ లో పాల్వంచ జోనల్ స్థాయి పాఠశాలల క్రీడలు..

బూర్గంపహాడ్ ఆగష్టు 27(జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బూర్గంపహాడ్ మండల స్థాయి, పాల్వంచ జోనల్ స్థాయి ఎస్జి ఎఫ్ పాఠశాలల స్థాయి క్రీడలు తమ పాఠశాలలో జరుగుతాయని ప్రధానోపాధ్యాయిని రవీలా తెలిపారు. ముందుగా మండల స్థాయి క్రీడలు సెప్టెంబర్ 9 వ తేదిన బాలికలకు, 10వ తేదీ న బాలురకు, 19,20 తేదీలలో పాల్వంచ, ములకలపల్లి, బూర్గంపహాడ్ మండల క్రీడాకారులకు జోనల్ స్థాయి క్రీడలు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల బూర్గంపహాడ్ నందు జరుగుతాయని అన్నారు. ఎస్ జి ఎఫ్ పాల్వంచ జోనల్ స్థాయి క్రీడల వివరాల కోసం తమ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ విద్యా సాగర్ని (9032324982) సంప్రదించాలని కోరారు. 3 మండలాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయుల సహకారంతో పోటీలను దిగ్విజయంగా నిర్వహిస్తామని తెలియజేశారు.

# అనంతగిరి జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా అంజన్ గౌడ్ జన్మదిన వేడుకలు..



కోదాడ,ఆగష్టు27,జనంసాక్షి:
అనంతగిరి మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని అంజన్ గౌడ్ స్వగృహం వద్ద భారీ గజమాలతో సన్మానం చేసి అనంతరం కేక్ కట్ చేయించారు.ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే 143 యూనియన్ అధ్యక్షులు నకరికంటి నాగేంద్రబాబు,మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ మాట్లాడుతూ....మండల జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే వ్యక్తి అంజన్ గౌడ్ అని కొనియాడారు.ప్రజా సమస్యలు ప్రశ్నించే సమయంలో,వార్తల విషయంలో ఏమైనా దాడులు జరిగిన వెంటనే స్పందించి వెన్నంటే నిలబడి అన్ని విధాలుగా అండగా ఉండే వ్యక్తి అంజన్ గౌడ్ అన్నారు.ఆయన సారధ్యంలో యూనియన్ బలోపేతానికై నిరంతరం కృషి చేస్తామన్నారు.ప్రతి ఏడాది అంజన్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.అనంతరం జర్నలిస్టులను ప్రతి ఒక్కరిని అంజన్ గౌడ్ పేరుపేరునా పలకరించి తనపై అభిమానాన్ని చాటినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గరిడేపల్లి రాము,సీనియర్ జర్నలిస్టులు కొలిచలం నరేష్,నూకపంగు ఈదయ్య,గరిడేపల్లి మురళి,బానోతు సతీష్,శ్రీరాం రవి,కొత్తపల్లి ఉపేందర్,కొలిచలం హరిబాబు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ అత్యధిక సభ్యత్వాలు చేయాలి.చల్ల శ్రీలతరెడ్డి

నేరేడుచర్ల (జనంసాక్షి) :
నేరేడుచర్ల పట్టణ పార్టీ కార్యాలయం నందు పట్టణ మండల అధ్యక్షులు సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి,పార్థన బోయిన విజయకుమార్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల పట్టణ, మండల భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమ వర్క్ షాప్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకురాలు,బిజెపి సభ్యత్వ సూర్యాపేట జిల్లా కన్వీనర్ చల్ల శ్రీలతరెడ్డి హాజరై మాట్లాడుతూ సెప్టెంబర్, మొదటివారం నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.భారతీయ జనతా పార్టీ నాయకులు అందరూ సమన్వయంతో పనిచేసి నేరేడుచర్ల పట్టణం మండలాలలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు చేయాలన్నారు.100 సభ్యత్వాలు చేసిన వారికే క్రియాశీల సభ్యత్వం వస్తుందని క్రియాశీలక సభ్యత్వం వచ్చిన వారికే పట్టణ, మండల, జిల్లా స్థాయిలో పదవులు వస్తాయని కాబట్టి ప్రతి ఒక్కరూ ప్రతి పోలింగ్ బూత్ లో సభ్యత్వాలు చేయాలన్నారు,ఈ సందర్భంగా నేరేడుచర్ల పట్టణ బిజెపి సభ్యత్వ ఇన్చార్జిలుగా తాళ్ల నరేందర్ రెడ్డి, ఊర్మిళ రామ్మూర్తి, అమిరెడ్డి శంకర్ రెడ్డి లను, నేరేడుచర్ల మండలం సభ్యత్వ చింతలకుంట్ల రాజేష్ రెడ్డి,గోడెట్టి పవన్, చింతలచెరువు సతీష్ లను నియమించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి కొనతం నాగిరెడ్డి, బిజెపి నాయకులు పరమేష్ రెడ్డి, బక్కిరెడ్డి, సమ్మెట నాగరాజు, వెన్నమ్ సురేష్, పూర్ణచంద్రర్ రావు, సైదా నాయక్, బాలు నాయక్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## నమ్ముకున్న వారికి వెన్నుదన్నుగా తుమ్మల యుగంధర్

**పేద వారికి ప్రతి విషయం లో అండ గా నేను వున్నాను అని నిరూపించుకున్న యంగ్ డైనమిక్ లీడర్ తుమ్మల యుగంధర్**



ఖమ్మం, ఆగష్టు 27(జనం సాక్షి)
నేటి తరం రాజకీయాలకు కొత్త అర్థం చెప్తూ తండ్రి బాటలో అటు అభివృద్ధి లో ఇటు నమ్ముకున్న వారికి అండగా ఉంటూ కొత్త రాజకీయాలకు అర్థం తెలుపుతూ నేటి తరం యువతకు ఆదర్శంగా నిలిచిన నేటి తరం నాయకుడు తుమ్మల యుగంధర్ ఖమ్మం పట్టణకి చెందిన నీరుడ వెంకన్న అనే వ్యక్తి హార్ట్ స్ట్రోక్ వల్ల స్టంట్ పడిన విషయం తెలుయచేయాగా గత రెండు రోజుల గా మెరిగైన వైద్యం అందించాలని తెలియచేసి హాస్పటల్ మేనేజ్ మెంట్ వారితో మాట్లాడి ఆ పేద కుటుంబానికి అవసరమైన వైద్య ఖర్చులు చుసుకున్న యువనాయకులు తుమ్మల యుగంధర్.



## మంత్రి తుమ్మలకు ఆహ్వానం

భద్రాచలం, ఆగస్టు 27 (జనం సాక్షి):
పట్టణంలోని బ్రిడ్జి సెంటర్, అభయాంజనేయ స్వామి గుడి ఆవరణలో బుధవారం ఉదయం 8:17 గంటలకు సేవ్ భద్రాద్రి వారు రూ. 1 కోటితో నిర్మించే మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపనకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సేవ్ భద్రాద్రి కమిటీ ఆహ్వానించింది. మంగళవారం మంత్రిని కలిసి ముందుగా ఆయన శాలువతో ఘనంగా సత్కరించి సేవ్ భద్రాద్రి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవ్ భద్రాద్రి అధ్యక్ష, కార్యదర్శులు పాకాల దుర్గాప్రసాద్, చారుగుల్ల శ్రీనివాస్, ట్రెజరర్ ఎస్ కే అజీమ్, ఎస్సే రసూల్, పరిమి సోమశేఖర్, భీమవరపు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాక్ లాగ్ ఉద్యోగాలను విడుదల చేయాలి

**- ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్**

భద్రాచలం, ఆగస్టు 27 (జనం సాక్షి)
ఐటీడీఏ పరిధిలో ఉన్న బ్యాక్ లాగ్ ఉద్యోగాలను విడుదల చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సోంది మల్లుదొర అన్నారు. ఐ టి డి ఏ ఆవరణలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 29 శాఖలలో ఖాళీలను వలస లంబాడీల అభ్యర్థులతో కాకుండా నకిలీ ఎస్టీల అభ్యర్థిలతో కాకుండా అర్హులైన ఆదివాసి నిరుద్యోగులకు మొదటిగా ప్రిపరేషన్ ఇచ్చి ఆదివాసీలకు ఉన్న రిజర్వేషన్ ప్రకారం ఆదివాసి నిరుద్యోగులతోనే పూర్తిస్థాయి 100% ఉద్యోగాలు భర్తీ చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఏజెన్సీ డీఎస్సీని ప్రకటించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో హైడ్రా చట్టాన్ని అమలు చేయాలని అదేవిధంగా 2018లో ట్రైకర్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ఆదివాసి నిరుద్యోగ యువతకు ఉపాధి సబ్సిడీలను విడుదల చేయాలని అధికారులకు విన్నవించారు. గెజిట్లో లేని వలస లంబాడాలను ఎస్టీ హోదా నుండి తొలగించాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ సమావేశ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కారం గోపాల్ రావు, కూరం బొర్రయ్య, కారం సూరి, కాక రాంబాబు, కాక శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.






## మూడు దశాబ్దాలుగా ఆదరిస్తున్న ప్రజలకు ధన్యవాదాలు

**ఘనంగా గాయత్రి నర్సింగ్ హోమ్ 30వ వార్షికోత్సవ వేడుకలు**

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
మూడు దశాబ్దాలుగా తనను ఆదరిస్తున్న సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.జిల్లా కేంద్రంలోని గాయత్రి నర్సింగ్ హోమ్ 30వ వార్షికోత్సవ వేడుకలను ఆ ఆసుపత్రిలో నాయకులు సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వినాయకుడి చిత్రపటంతో కూడిన వాచ్ ను డాక్టర్ రామ్మూర్తి దంపతులకు సాజిద్ ఖాన్ బహుకరించారు.ఈ సందర్భంగా డాక్టర్ రామ్మూర్తి మాట్లాడుతూ కన్నతల్లి లాంటి సూర్యాపేటకు మరింత వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సహాయం చేస్తానని చెప్పారు.అంతకు ముందు సాజిద్ ఖాన్ మాట్లాడుతూ 1994లో ఆసుపత్రి ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు 30 ఏళ్లుగా ప్రజలకు డాక్టర్ రామ్మూర్తి మెరుగైన వైద్య సేవలు అందించడం హర్షణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో వూర గాయత్రి, ఆసుపత్రి సిబ్బంది వేలాద్రి, మల్లేష్, ఆంజనేయులు, వేణు, కిరణ్, మహేష్, నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కూటమి అధికారంలో మహిళలకు రక్షణ లేదు

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 27 (జనం సాక్షి)
కేంద్రంలోని బిజెపి కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ విమర్శించారు. సి ఐ టి యు ఆధ్వర్యంలో పశ్చిమబెంగాల్ రాష్ట్రం కలకత్తా నగరంలో మేడికేర్ ఆస్పత్రిలో హత్యకు గురైన డాక్టర్ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధ్యుల పైన చర్య తీసుకోవాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. మాయ కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే డాక్టర్ హత్యకు గురైనదని రాత్రి సమయాల్లో కూడా మహిళా డాక్టర్లకు కావాల్సి డ్యూటీలు వేయడం జరిగిందని దేశంలో వయసుతో నిమిత్తం లేకుండా మహిళలపై దాడులు పెరుగుతున్నాయని దీనికి కారణం కేంద్ర ప్రభుత్వము అని మహారాష్ట్రలో పంజాబ్లో ఢిల్లీలో రాష్ట్రాల్లో దాడులు పెరిగినాయని ఇలాంటి దాడులు అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. మహిళా ఉద్యోగుల పట్ల తగిన చర్యలు తీసుకోవడం లేదని దాడులకు వ్యతిరేకంగా మహిళా కార్మికులు ఉద్యమాలు చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటయ్య, రాములు, శాంతమ్మ వరమ్మ, సుజాత ,సుమీల తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా రాములోరి నిత్య కళ్యాణం

భద్రాచలం, ఆగస్టు 27 (జనం సాక్షి):
భద్రాద్రి దివ్య క్షేత్రంలో మంగళవారం సీతారాములకు వైభవంగా నిచ్చ కళ్యాణం జరిపారు. తెల్లవారుజామున ఆలయతల గురించి స్వామి వారికి సుప్రభాతం పలికి ఆరాధన ఆరాగింపు సేవా కాలం నిత్య హోమాలు నిత్యబలిహరణం తదితర నిత్య పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్య కళ్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకొని వచ్చి సంప్రదాయబద్ధంగా నిత్య కళ్యాణం నిర్వహించి కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.




## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి.వెంకటేశులు అన్నారు.మంగళవారం ఆ కళాశాల ఆవరణలో ఎన్ సీసీ కేర్ టేకర్ వడ్డానం శ్రీనివాస్ తో కలిసి మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటి భవిష్యత్ తరాలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ క్యాడేట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారవేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎట వీరారెడ్డి జన్మదిన వేడుకలు



నల్గొండటౌన్, ఆగష్టు 27(జనంసాక్షి)
ప్రముఖ వ్యాపారవేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనహృదయ నేత బడుగు బలహీన వర్గాల నాయకుడు ఏట వీరారెడ్డి జన్మదిన సందర్భంగా 19వ వార్డ్ శ్రీనగర్ కాలనీ నల్గొండ ఘనంగా జన్మదిన వేడుకలు పెద్ద ఎత్తున అట్టహాసంగా ప్రజల కాలనీవాసుల సంరక్షణలో జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు కందుల విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువజన నాయకులు కొండేటి నరేష్ కుమార్, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు సురేందర్ నాయక్, మిత్రాస్ యూనిటీ ఆఫ్ యూత్ చైర్మన్ కంబాలపల్లి శ్రీకాంత్, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న, ఎస్సీ ఎస్టీ విద్యార్థిని సంఘం స్టీరింగ్ కమిటీ మెంబర్ భాషపాక దుర్గన్న, విద్యార్థులు, యువకులు మహిళలు పాల్గొని ఏట వీరారెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.

# పిడిఎస్ ద్వారానే విద్యార్థుల సమస్యల పరిష్కారం

### పిడిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్




నేరేడుచర్ల( జనంసాక్షి)
ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాల బలోపేతం ద్వారానే విద్యారంగంగ సమస్యలు పరిష్కారం అవుతాయని పిడిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ వెల్లడించారు. నేరేడుచర్ల పట్టణంలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిడిఎస్ 50 వసంతాల సభ నిర్వహించారు. ఈ సందర్బంగా పిడిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, రాష్ట్ర సహయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం, విద్యార్థి హక్కులు కాపాడడం కోసం అలుపెరగని విద్యార్థి ఉద్యమాలు కొనసాగిస్తున్న విద్యార్థి సంఘం పిడిఎస్ అని వారు అన్నారు. ఈ దేశంలో పేదలు అట్టడుగు వర్గాలకు చెందినటువంటి విద్యార్థులందరికీ సమానమైన శాస్త్రీయమైన విద్యను అందించాలని విద్యార్థి ఉద్యమాల్ని కొనసాగిస్తుంది. విద్యార్థి , విద్యార్థి ఉద్యమాల బలోపేతం కోసం కృషి చేసేటువంటి క్రమంలో రాజ్యం ప్రగతిశీల విద్యార్థి నాయకులను చిత్రహింసల గురిచేసి, నిర్బంధాన్ని పెట్టి ఎన్కౌంటర్లు చేసిన మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్న విద్యార్థి సంఘం పిడిఎస్ అని వారు పునరుద్ఘాటించారు. ఉస్మానియా యూనివర్సిటీలో ప్రారంభమైన ప్రగతిశీల విద్యార్థుల ప్రయాణం నేడు దేశవ్యాప్తంగా జార్జ్, జంపాల,కోలా శంకర్, శ్రీపాద, రంగవల్లి అమరత్వాల స్ఫూర్తితో విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం కొనసాగుతుందన్నారు. నాడు నరహంతక వెంగళరావు ప్రభుత్వ నిర్బంధ వ్యతిరేక ఉద్యమం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు అనేక ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజల గొంతును వినిపించిన విద్యార్థి సంఘం చరిత్ర పిడిఎస్యు కు ఉందన్నారు. ఉన్మాదానికి బలైన జార్జి రెడ్డి వారసత్వస్ఫూర్తితో మత ఉన్మాద పాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ పాలనకు వ్యతిరేకంగా విద్యార్థి,ప్రజా ఉద్యమాల బలోపేతం చేయాల్సిన గురుతరమైన బాధ్యత విద్యార్థులకు ఉందని వారు గుర్తు చేశారు. ప్రభుత్వ విద్యా బలోపేతం కోసం, ప్రభుత్వ విద్యాసంస్థలు, యూనివర్సిటీలలో మౌలిక వసతుల కోసం అనేక పోరాటాలు చేసి పరిష్కారం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,పివైఎల్ జిల్లా నాయకులు వాస కర్ణాకర్, పిడిఎస్యు జిల్లా నాయకులు సురం విజయ్, అశోక్, చక్రవర్తి,యశ్వంత్,త్రివేణి, నవ్య,రాకేష్,నరేందర్,తనుష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా చలిగంటి పుల్లారావు



పెన్ పహాడ్ ఆగస్ట్ 27 (జనంసాక్షి) : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సీనియర్ పాత్రికేయులు మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన చలిగంటి పుల్లారావు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా మూడవ మహాసభల్లో జరిగిన జిల్లా కమిటీ ఎన్నికల్లో ఈ ఎన్నిక జరిగింది, ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ జర్నలిస్టులకు అందుబాటులో ఉండి జర్నలిస్టుల సమస్యల పట్ల టిడబ్ల్యూజేఎఫ్ పక్షాన జిల్లా కమిటీతో కలిసి నిరంతరం పోరాడుతానని తన ఎన్నిక పట్ల సహకరించిన రాష్ట్ర కమిటీకి నూతనంగా మూడోసారి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన అయితబోయిన రాంబాబు, ప్రధాన కార్యదర్శి బుక్క రాంబాబు జిల్లా కమిటీ, మండల కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అనంతరం తన తోటి మండల పాత్రికేయ మిత్రులు ఆయనను ఘనంగా సన్మానించి అభి .నందనలు తెలిపారు... సన్మానించిన వారిలో పాత్రికేయులు, తుమ్మ కొమ్మ సంజయ్,మచ్చ మహేష్, కీర్తి ఎలమంచయ్య,మీసాల నాగయ్య, బోల్లి కొండ వీరస్వామి, నీలకంఠం జయ రామకృష్ణ, షేక్ సయ్యద్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు....

## అనారోగ్యంతో వ్యక్తి మృతి



ఆళ్లపల్లి ఆగష్టు 17( జనంసాక్షి ) అనారోగ్యం తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలం లో మంగళవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల తేలిపిన వివారల ప్రకారం.. మర్కోడు గ్రామా నికి చెందిన చామకూరి చామాకురి సాగర్ (26) గత కోంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతున్నాడు. సాగర్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# టి.జి.ఎస్.ఆర్.టి.సి జాయింట్ యాక్షన్ కమిటీ మరో పోరాటానికి సిద్ధం..

- దేవరకొండ ఆర్టీసీ కార్మికులు నల్ల బ్యాడ్జీలతో నిరసన
- అక్టోబర్ 1న ఇందిరాపార్క్ వద్ద సామూహిక దీక్ష
- ప్యాసింజర్లు సిబ్బందిపై దాడులు, తిట్లు చివాట్లు రకరకాల గొడవలను ఖండిస్తున్న జేఏసీ

**దేవరకొండ, ఆగష్టు 27(జనంసాక్షి):**
పెండింగ్ సమస్యల పరిష్కారంతోపాటు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేవరకొండ ఆర్టీసీ కార్మికులు మరో పోరాటానికి సిద్ధమయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు 6 గ్యారెంటీలు ఇచ్చినట్లే ఆర్టీసికి కూడా ఇచ్చి నేటి వరకు వాటి అమలు చేయలేదని నిరసిస్తూ మంగళవారం దేవరకొండ ఆర్టిసి ఉద్యోగులు, కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి డిపో ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఆర్టీసి కార్మికులను ప్రభుత్వంలో విలీన ప్రక్రియ పూర్తి చేస్తానని, రెండు పీఆర్సీలు బకాయిలతో సహా చెల్లిస్తామని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని వసతులు, సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. అలాగే ఆర్టీసి బస్సులను ఆధునీకరించి, అధునాతనమైన సౌకర్యాలతో కొత్త సర్వీసులు ప్రారంభిస్తామని, ఆర్టీసి యూనియన్లను పునరుద్ధరిస్తామని, వచ్చే ప్రభుత్వ పీఆర్సీ పరిధిలోకి టిఎస్ఆర్టీసి కార్మికులను చేరుస్తామని 6 గ్యారెంటీలు ఇచ్చిందని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 మాసాలైనా ఒక్క డిమాండ్ కూడా పరిష్కారానికి నోచుకోలేదని వాపోయారు. ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి 15-09-2023న గెజిట్ వెలువడినప్పటికీ ప్రభుత్వాలు మారినా ఈ సమస్యకు ఇంతవరకు మోక్షం లేదన్నారు. ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరిస్తామని ఎన్నికల సందర్భంగా చెప్పిన నాయకులు నేడు మొహం చాటేసి తిరుగుతున్నారని పేర్కొన్నారు. ట్రేడ్ యూనియన్ల పునరుద్ధరణకు ప్రభుత్వానికైనా, యాజమాన్యానికైనా ఆవగింజంత ఖర్చు లేదని, అయినా పునరుద్ధరణకు వెనుకాడుతున్నాయని వారు తేలిపారు.అధిక పనిభారాలు మరియు వేధింపులు తట్టుకోలేక కార్మికులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిబ్బంది తగ్గిపోవటం వలన ఒక రోజు లీవ్ దొరకడం కూడా గగనమైపోయిందని అన్నారు.నిత్యం బస్సులో ప్యాసింజర్లు సిబ్బందిపై దాడులు చేస్తూ, తిట్లు, చివాట్లు, రకరకాల గొడవలు చేస్తున్నా భరిస్తూ తమ విధులను నిర్వహిస్తూ ప్రభుత్వానికి, సంస్థకు పేరు తెస్తున్నప్పటికీ ప్యాసింజర్ల నుండి వచ్చిన చిన్న చిన్న ఫిర్యాదులపై సిబ్బందిని శిక్షించడాన్ని జెఏసి తీవ్రంగా ఖండిస్తోంది అని అన్నారు.200 సంవత్సరాల క్రితం మనం పోరాడి సాధించుకున్న 8 గంటల పనిదినాలు ఏ డిపోలోనైనా



ఉన్నాయా? 12 గంటలు చేయాల్సిన స్పెషల్ ఆఫ్ డ్యూటీలు 14 నుండి 16 గంటలు చేయిస్తున్నారని ఆరోపించారు. అధిక పనిభారాలు మరియు వేధింపులు తట్టుకోలేక కార్మికులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఓ రమేష్, కో కన్వీనర్ దీప్లా నాయక్ ఎస్ డి ఉస్మాన్ రాజేందర్ ఎం జె ఖాన్ కేఎల్ గౌడ్ సౌఖద్ సిరాజ్ మల్లేష్ యాదయ్య జైపాల్ రెడ్డి హనుమ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రకాల జబ్బులకు వైద్యం అందించాలి

**ప్రభుత్వ ఆసుపత్రులలో విషజ్వరాల ను అరికట్టాలి**

**వైద్యం అందించి సంబంధించిన మందులు ఇవ్వాలని**

**లేనిచో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతాం**

**తెలంగాణ వ్యవసాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా**



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 27 (జనంసాక్షి):**
అన్ని రకాల జబ్బులకు వైద్యం అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రబలుతున్న విషజ్వరాలను అరికట్టి అన్ని ప్రభుత్వ హాస్పటల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. జిల్లాలో మారుమూల గ్రామాలలో డెంగ్యూ, మలేరి , టైపాడ్, చికెన్ గున్యా లాంటి విషజ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ దవఖానలో జ్వరాలు వచ్చినప్పుడు ప్రజలు టెస్టుల కోసం పోతే అన్ని రకాల టెస్టులు చేయకపోవడంతో డెంగ్యూ టెస్టు చేయడానికి కిట్లు లేకపోవడంతో వేలాది రూపాలు ప్రవేటు ల్యాబ్ లలో పెట్టి టెస్టులు చేయించుకోలేక, డెంగ్యూ జ్వరం వస్తే వైద్యము ప్రభుత్వ హాస్పిటల్స్ లో అంది ఇవ్వకపోవడంతో లక్షలాది రూపాయలు ప్రైవేటు హాస్పిటల్స్ లో ఖర్చుచేసి వైద్యం చేసుకోలేక అనేకమంది పేదలు, వ్యవసాయ కూలీలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తపరిచారు.. ఇప్పటికైనా ప్రభుత్వం అన్ని ప్రభుత్వ హాస్పటల్లో అన్నిరకాల టెస్టులు చేసి వైద్యం అందించాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విషజ్వరాలతో బాధపడుతున్న ప్రజల్ని పట్టించుకోని వెంటనే మారుమూల గ్రామాలలో కూడా హెల్త్ క్యాంపులు ఎమర్జెన్సీగా పెట్టాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం సరిగా పట్టించు కోవట్లేదని ఇప్పటికైనా హాస్పిటల్లో అన్నిరకాల డాక్టర్లు నియమించాలని, వస్తున్న జబ్బులకు అనుగుణంగా వైద్యం అందించి సంబంధించిన మందులు కూడా ఇవ్వాలని అన్నారు. లేనిచో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవికుమార్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్ లో జరిగిన ఏఐఎస్ఎఫ్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి వీసీల నియామకంలో జాప్యం లేకుండా వెంటనే నియమించాలన్నారు. గురుకులాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉండాలని కోరారు.గురుకులాల్లో జరిగిన మరణాలపై విచారణ జరిపించాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం విడుదల చేస్తామని చెప్పి ఇప్పుడు పాతవి ,కొత్తవి అనడం సరికాదని అన్నారు.అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టళ్లకు కొత్త భవనాలు నిర్మించి పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు బానోత్ అభి,మరికంటి జలాలు, చరణ్, చేతన్ తదితరులు పాల్గొన్నారు.




# నేడు సూర్యాపేటలో ప్రజాయుద్ధ నౌక గద్దర్ గాన స్మరణ సభ

**• ఏర్పాట్లను పరిశీలించిన ఏపూరి సోమన్న బృందం**



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
తిరుగుబాటుకు సంకేతం, వసంత మేఘ గర్జన, సాంస్కృతిక సేనాధిపతి ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏపూరి పౌండేషన్ ఆధ్వర్యంలో నేడు జిల్లా కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో నిర్వహించే గద్దర్ గాన స్మరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న పిలుపునిచ్చారు.
మంగళవారం జిల్లా కేంద్రంలో శుభమస్తు ఫంక్షన్ హాల్ లో గద్దర్ గాన స్మరణ సభ ఏర్పాట్లను పరిశీలించి, కళాకారులతో కలసి ఆడి పాడి మాట్లాడారు.పాటంటే ఎలా ఉంటుందో చెప్పి, ప్రజా ఉద్యమాలు ఎలా ఉంటాయో చెప్పి, అందరి గొంతై వినిపించి వారి హక్కుల కోసం కొట్లాడి పంచశీల జెండా చేతబట్టి తన ఆట పాటతో గద్దర్ ప్రజలను చైతన్యం చేశారన్నారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోయే క్రమంలోనే సూర్యాపేటలో ఏపూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గద్దర్ గానస్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గద్దర్ గాన స్మరణ కార్యక్రమంలో ఎంఎల్ పార్టీ, బీసీ సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు భాగస్వాములై పని చేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివర్శిటీ ప్రొఫెసర్ ఖాసీం, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, టూరీజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ప్రముఖ వాగ్గేయకారులు పసునూరి రవీందర్ హాజరవుతున్నట్లు తెలిపారు.నేడు గద్దర్ గాన స్మరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది కళాకారులతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి సభా ప్రాంగణం వరకు డప్పు చప్పుళ్ళు, కోలాటాలు, కళాకారుల ఆట పాటతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి కళాకారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని గద్దర్ ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యార్ధి సంఘాల నాయకులు నవలె ఉపేందర్, అనంతుల మధు, బారీ అశోక్, విజయ్, కళాకారులు శ్రీను, రమేష్, నాగరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కోరివిలేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలి

**• కలెక్టరేట్ ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా**




నల్గొండటౌన్, ఆగష్టు 27(జనంసాక్షి)
రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో ఎలాంటి కొరివిలేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చెశారు. రైతులకు 2 లక్షల రుణమాఫీచేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాకు సత్యం సంఘీభావం తెలిపి మాట్లాడారు. రైతులు వ్యవసాయం సాగు కోసం బ్యాంకులలో చేసిన అప్పులు గత ప్రభుత్వం 1 లక్ష రుణమాఫీ చేస్తామని చేపి మాఫీ చేయకుండా మోసం చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆగస్టు 15 లోపు 2లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చికొంతమంది రైతులకే రుణమాఫీ చెశారు అయితే క్షేత్ర స్థాయిలో కేవలం 50 శాతానికి మించి రుణమాఫీ కాలేదన్నారు. ప్రభుత్వం పెట్టినా రేషన్ కార్డ్ షరతులు రైతులకు శాపంగా మారిందని పేర్కొన్నారు.గత పదేళ్లుగా ఎవరికీ నూతన రేషన్ కార్డు రాకపోవడంతో ఉమ్మడి కుటుంబంలోనే రైతులకు రేషన్ కార్డు ఉన్నాయని, మరికొంతమందికి రేషన్ కార్డులు లేకుండా పోయాయని పేర్కొన్నారు. దీని మూలాన రైతులు రుణమాఫీ విషయంలో తీవ్ర నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి షరతులు లేకుండా భూమి పాస్ పుస్తకం ఉన్న అర్హులైన రైతులందరికీ 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతులకు మద్దతుగా సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు. రుణమాఫీ కి ఆంక్షలు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రెండు లక్షల రుణాలు మాఫీ చేయడంతో పాటు రైతు భరోసా ఇవ్వాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని బ్యాంకుల అధికారులు కావాలని రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అలాంటి బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు .ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి మొయినుద్దీన్,గురజా రామచంద్రం, వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు పబ్బు వీరస్వామి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లోడంగి శ్రవణ్ కుమార్, బలుగూరి నరసింహ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి వెంకటేశ్వర్లు రైతు సంఘం నాయకులు బుర శేఖర్, బండమేది యాదయ్య వెంకన్న, పాండు, సుదర్శన్ రెడ్డి తదితరులు ఉన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కు వినతిపత్రం పత్రం అందజేశారు.

# విశ్వహిందూ పరిషత్ ఆత్మీయ సమ్మేళనం

భద్రాచలం, ఆగస్టు 27 (జనం సాక్షి):
పట్టణంలో విశ్వహిందూ పరిషత్ భద్రాచలం ప్రకండ్ లో ఆత్మీయ సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ భద్రాచలం లో చేసిన విజయాలను, చేయవలసిన కార్యక్రమాలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమానికి మందిర అర్చక పురోహిత్ రాష్ట్ర సహాప్రముక్ వోరుగంటి సురేష్, ఖమ్మం విభాగ సంఘటన కార్యదర్శి గడిదేసివెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి గంగాధరి సీత, విశేష సంపర్క విభాగ్ ప్రముఖ్ శ్రీనివాస్ రెడ్డి, విశేష సంపర్క జిల్లా ప్రముఖ్ ఏకే నాయుడు, కార్యదర్శి నాగేశ్వర్ రావు, భజరంగ్ దళ్ సంయోజ పులిపాటి గణేష్, సహా సమయోజక్ లక్ష్మినారాయణ , గో రక్షా ప్రముక్ అన్వేష్, సేవా ప్రముక్ సిద్ధార్థ, తులసీదాసు, తదితర హిందూ బంధువులు పాల్గొన్నారు.



# ఘనంగా జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంజన్ గౌడ్ జన్మదిన వేడుకలు

## కోదాడలోని రంగా థియేటర్ చౌరస్తా వద్ద భారీ కేక్ కటింగ్

### జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పై అభిమానం చాటుకున్న జర్నలిస్టులు

కోదాడ టౌన్ ఆగస్టు 27 ( జనంసాక్షి ):
జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్ జన్మదిన వేడుకలను కోదాడ పట్టణంలోని ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మొదట పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ చౌరస్తా నుండి ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో డీజే సౌండ్ సిస్టంతో జర్నలిస్టులు వ్యవసాయ మార్కెట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం భారీ ఊరేగింపుతో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ కు స్వాగతం పలికే పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తా వద్ద భారీ కేక్ కట్ చేయించారు. అనంతరం పలువురు జర్నలిస్టు నాయకులు గజ మాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.పట్టణంలోని శనగల రాధాకృష్ణ ఆశ్రమంలో మానసిక వికలాంగులకు అంజన్ గౌడ్ జన్మదిన పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని నేరుగా అంజన్ గౌడ్ ప్రారంభించారు.మానసిక వికలాంగులకు అన్నదానం చేయటం నిజంగా గొప్ప విషయమని, ఈ అన్నదానానికి సహకరించిన జర్నలిస్టులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా



ఎలక్ట్రాన్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పడిశాల రఘు, సీనియర్ జర్నలిస్ట్ నాయకులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్క విలేఖరికి సమస్య వచ్చిన వెంటనే స్పందించి సమస్య పరిష్కారం అయ్యే దిశగా కృషి చేసే వ్యక్తి అంజన గౌడ్ అని కొనియాడారు. ఆయన ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఇంకా మరిన్ని కార్యక్రమాలను చేపడతామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు,అనంతగిరి జర్నలిస్టులు మునగాల జర్నలిస్టు, పాల్గొన్నారు.

# అసలు లక్ష్యం పక్కదారి.. ప్రజాధనం వృధా



## నామమాత్రంగా సెగ్రిగేషన్ యార్డులు - ఊసులేని సేంద్రియ ఎరువుల తయారీ





**నిడమనూరు ఆగస్టు 27 జనంసాక్షి:**
పల్లెలు పచ్చదనంతో కళకళలాడుతూ.. పరిశుభ్ర వాతావరణంలో ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలను నిర్వహిస్తూ రూ.లక్షల నిధులను ఖర్చు చేస్తోంది. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ తీరు బాగుండాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పల్లెప్రగతిలో భాగంగా సెగ్రిగేషన్ యార్డులను నిర్మించింది. ఒక్కో యార్డుకు రూ. 2.50లక్షలను వెచ్చించింది. ఇళ్ల నుంచి తడిపొడి చెత్తను వేరుగా సేకరించాలని ఆదేశించింది. తడిచెత్త నుంచి ఎరువులుగా తయారు చేయాలని సూచించింది. మండలంలో 29 గ్రామపంచాయతీలకు గాను అన్ని గ్రామల్లో నిర్మాణాలు పూర్తిచేశారు. అయితే వీటి నిర్వహణ మాత్రం పట్టించుకోవడం లేదు. కొన్ని గ్రామాల్లో తప్ప దాదాపు మండలంలో అధికశాతంగా నిర్వహణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. పల్లెల్లో పారిశుద్యం సిబ్బంది కొరత కొంత, ప్రజల్లో అవగాహన లోపం కొంత, అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వెరసి ప్రభుత్వ సంకల్పం అనుకున్న స్థాయిలో నెరవేరడంలేదు. దీంతో ఇవి డంపింగ్ యార్డుల్లా దర్శనం ఇస్తున్నాయి.

పంచాయతీల్లో సేంద్రియ ఎరువుల తయారీ జరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం కనిపించడం లేదని, ఒక్కో పంచాయతీ నుంచి క్యూబిక్ మీటర్ల కొద్దీ సేంద్రియ ఎరువులను తయారు చేస్తున్నట్లు చెబుతున్నా.. ఎక్కడా పంచాయతీలు విక్రయించి ఆదాయాన్ని సమకూర్చిన దాఖలాలే లేవు. ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ యూనిట్లకు పంపించాల్సి ఉండగా ఎక్కడా అలా వేరు చేసినట్టు లేదు.

**అవగాహన కొరవడి..**

గ్రామాల్లో పరిసరాల శుభ్రతకు ప్రభుత్వం ప్రతీ పంచాయతీలో డంపింగ్ యార్డుతో పాటు సేంద్రియ ఎరువల తయారీ కేంద్రాలను అక్కడే నిర్మించింది.మండలంలో 29 పంచాయతీలకు గాను 29 పంచాయతీల్లో సెగ్రిగేషన్ షెడ్ల నిర్మాణాలు పూర్తిచేసింది. చెత్తసేకరణకు పంచాయతీల్లో ట్రాక్టర్లను సైతం కొనుగోలు చేసింది. ప్రతీ ఇంటి నుంచి తడిపొడి చెత్తను వేర్వేరుగా వేసుకునేందుకు చెత్తబుట్టలు సైతం పంపిణీ చేసింది. పారిశుద్ధం సిబ్బంది ఇళ్ల వద్దే వేర్వేరుగా చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలి. అక్కడే కంపోస్టు షెడ్డులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అరల్లో వాటిని పోసి సేంద్రియ ఎరువు తయారీ చేయాల్సి ఉంటుంది. అయితే చాలా గ్రామాల్లో ఇవేమీ జరగడంలేదు. ఒకే ట్రాక్టరులో తడిపొడి చెత్తను తరలించి డంపింగ్ యార్డుల్లో పారబోస్తున్నారు. ప్రజల్లో అవగాహన లేకపోవడం పంచాయతీల్లో కార్మికుల సంఖ్య తక్కువగా ఉండడం దీనికి ప్రధాన సమస్యగా మారింది. మండలంలో 29 గ్రామ పంచాయతీలో ఏ ఒక్క పంచాయతీలో కూడా కంపోస్ట్ షెడ్ లో కనీసం ఒక్క చోట కూడా సేంద్రీయ ఎరువు తయారుచేసిన దాఖలాలు లేవు. ఇలా సేంద్రీయ ఎరువులు తయారు చేయకపోవడంతో అసలు లక్ష్యం నెరవేరడం లేదు. మరికొన్ని చోట్ల పొడి చెత్తను కూడా వేరుచేయడం లేదని తెలుస్తోంది. ఇంకొన్ని గ్రామాల్లో గ్రామానికి దూరంలో రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో చెత్తను తగలబెడుతున్నట్లు తెలుస్తోంది. ఇలా చేయడం ద్వారా ప్రభుత్వం ఆశించిన లక్ష్యం అసలు ఉద్దేశ్యం నెరవేరడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.





# విష జ్వరాల నుంచి ప్రజలను రక్షించాలి

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
మలేరియా,డెంగ్యూ,అంటు వ్యాధులు, విష జ్వరాలు ప్రబలి ప్రజలు రోగాల బారిన పడుతున్న పట్టణ ప్రజలను కాపాడాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వాటి నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవనంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత రెండు నెలలుగా కురుస్తున్న వర్షాల మూలంగా ప్రజలు టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు. ప్రతి ఇంట్లో ఒకరు జ్వరంతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విష జ్వరాలు, అంటూ వ్యాధుల బారి నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించడంలో వైద్య, ఆరోగ్యశాఖ విఫలమైందని విమర్శించారు. అంటు వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా ఉండేందుకు అన్ని వార్డులలో పారిశుద్ధ్య చర్యలు వేగవంతం చేసి, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. పీహెచ్సీ సెంటర్లలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు.అన్ని వార్డులలో వైద్య, ఆరోగ్య సిబ్బందిని పంపించి సంచార వైద్య బృందాల ద్వారా పట్టణ ప్రజలందరికీ వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో పట్టణ కార్యవర్గ సభ్యులు, నిమ్మల ప్రభాకర్, పెండ్ర కృష్ణ, ఎస్.కె పాషా, నాయకులు గాలి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భూతగాదా దాడి కేసులో నిందితుల రిమాండ్

తుంగతుర్తి ఆగస్టు 27 (జనం సాక్షి)
భూతగాధ విషయంలో దాడి కి పాల్పడిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై ఏడుకొండలు తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన ఎల్లబోయిన బిక్షం తన వ్యవసాయ భూమిలో గత జూన్ నెలలో ట్రాక్టర్ తో దున్నుతుండగా అన్నారం గ్రామానికి చెందిన గుండాల బుచ్చయ్య కుటుంబ సభ్యులు బిక్షం వ్యవసాయ భూమిలోకి అక్రమంగా చొరబడి ఈ భూమి తనదంటూ బిక్షంపై గొడ్డలి తో దాడికి ప్రయత్నం చేశాడని తెలిపారు. దీంతో బిక్షం ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ ఐ డానియల్ గుండాల బుచ్చయ్య. గుండాల ఉప్పమ్మ. గుండాల మాధవి. షేక్ అఖిల్ బాషా లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అప్పటినుండి వారు పరారీలో ఉన్నారని తెలిపారు . ఈ మేరకు వారిని అన్నారం గ్రామంలో మంగళవారం అరెస్టు చేసి జడ్జి ముందు ప్రవేశపెట్టగా రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఇట్టి కేసులో మిగిలిన నిందితులు గుండాల మాధవి. షేక్ అఖిల్ పాషా పరారీలో ఉన్నట్లు తెలిపారు ఎవరైనా కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘించి కబ్జాలో ఉన్న వారి భూములోకి అక్రమంగా ప్రవేశించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించి నట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

# అనంతోగు,మర్కోడు ఆశ్రమ పాఠశాలలను తనిఖీ

ఆళ్లపల్లి ఆగష్టు27( జనంసాక్షి)
అనంతోగు,మర్కోడు ఆశ్రమ పాఠశాలలను ఇల్లందు ఏటీడీవో రాధమ్మ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యా బోధన రికార్డ్స్ ,లైబ్రరీ రూములు పరిశీలించారు. స్టాఫ్ సిబ్బందితో టీచర్స్ తో విద్యాబోధన విషయాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భద్రమ్మ, బి బాలు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




## ఎటువంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అమలు చేయాలి

పాల్వంచ, ఆగస్టు 27 ( జనంసాక్షి) :
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి రైతుకు రూ.2 లక్షల రూపాయలను ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని, ఆరు గ్యారంటీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం తహశీల్దార్ వివేక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేసి, ప్రతి రైతుకు కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు ఎస్‌కె ఉమర్, న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరావు, జిల్లా సహాయ కార్యదర్శి కుంజ కృష్ణ, ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి కుంజా బూద్ర, పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు సోమ వినోద, నాయకులు మంకెన వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రాఘవులు, ఆరెంపుల రాజేష్, రమేష్, గోపి, బీమా, రూప్ సింగ్, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో మహిళ సమానత్వ దినోత్సవ వేడుకలు



పాల్వంచ, ఆగస్టు 27 ( జనంసాక్షి) :
పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సమానత్వ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ జె మాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పద్మ మాట్లాడుతూ ఆడపిల్లలు దేనిలో తక్కువ కాకూడదని అన్ని రంగాల్లో ముందుండాలని బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తమ వంతు జాగ్రత్తలు పాటిస్తూ తల్లిదండ్రులకు సమాజానికి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఆడపిల్లలు 100శాతం అక్షరాస్యత సాధించిన నాడే దేశంలో నిజమైన ప్రగతి సాధించినట్లు అని ఆమె అభిప్రాయపడ్డారు. ఆడపిల్లల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన నూతన చట్టాలను ప్రతి ఒక్కరు అధ్యయనం చేయాలని తద్వారా హక్కులను కాపాడుకోవాలని కోరారు. మహిళలు కూడా పురుషులతో సమానమని చాటి చెప్పేందుకే మహిళా సమానత్వ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ పద్మ ను తోటి అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జె మాధవి, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ టి అరుణకుమారి, డి రమేష్, డాక్టర్ కామేశ్వరరావు, డాక్టర్ స్వరూప రాణి, ఎన్ శ్రీదేవి, సిహెచ్ సౌమ్య, దీపిక, విమల మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.





## ప్రచారంలో దూసుకుపోతున్న మెలిగా మహేశ్వరరావు

### గ్రామాల్లో బ్రహ్మరథం పడుతున్న యువత

పాల్వంచ, ఆగస్టు 27 ( జనంసాక్షి) :
యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో భాగంగా యానంబైల్ కు చెందిన మెలగ మహేశ్వరరావు( మహేష్) తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. కొద్ది సంవత్సరాలుగా కాంగ్రెస్ అభిమానిగా మహేష్ మండలానికే సుపరిచితుడు. గ్రామీణ ప్రాంతాల్లో మహేష్‌కు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఈనెల 14 నుండి సెప్టెంబర్ 14 వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. మండలంలోని 36 పంచాయతీల్లో యువతతో సత్సంబంధాలు కలిగిన మహేష్ ప్రచారపర్వంలో దూసుకుపోతున్నాడు. ఇప్పటివరకు దంతెల బోర, నాగారం, సంఘం, కిన్నెరసాని, యానం బైల్, రాజాపురం, మొండి కట్ట, సారే కళ్ళు, కారెగట్టు, మల్లారం, ఉల్వనూర్, మందరికలపాడు, రెడ్డిగూడెం ప్రాంతాల్లో విస్తృత ప్రచారం చేపట్టాడు. ఎక్కడికి వెళ్ళినా తనకు విశేష ఆదరణ లభించినట్లు మహేష్ తెలిపారు. తన గెలుపు నల్లేరు మీద నడకేనని మహేష్ స్పష్టం చేశారు. యువజన కాంగ్రెస్ గ్రామీణ అధ్యక్షునిగా ఆదరించి, కాంగ్రెస్ అభివృద్ధిలో భాగస్వామిగా అవకాశం కల్పించాలని కోరాడు. ఈక్రమంలో మంగళవారం ప్రచారంలో మల్లారం రావడం జరిగిందని ఇక్కడ ఉన్న యువత నా వెంట ఉన్నందుకు నాకు చాలా సంతోషంగా ఉందని ఇదే ఉత్సాహంతో నన్ను ముందుకు తీసుకెళ్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మహేష్ పేర్కొన్నారు.

## జిల్లా సమస్యలపై మంత్రి పొంగులేటికి సామాజిక కార్యకర్త వినతి



పాల్వంచ, ఆగస్టు 27 ( జనంసాక్షి) :
రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి పాల్వంచకు చెందిన సామాజిక సేవా కార్యకర్త యడ్లపల్లి శ్రీనివాసరావు జిల్లాలో నెలకొన్న కొన్ని సమస్యలపై వినతిపత్రం అందజేశారు. పాల్వంచ ఆర్‌టిసి బస్టాండ్ లోపలి భాగంగా ఇన్‌గేట్, అవుట్ గేట్‌ల వద్ద వర్షాలకు 3 అడుగుల మేర నీరు నిలిచి పోవడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారని, జిల్లాలో దమ్మపేట, చంద్రుగొండ, బూర్గంపాడు, అశ్వాపురం, బయ్యారంలలో గల బస్టాండ్‌లు నిరుపయోగంగా ఉండటంతో ప్రయాణీకులు అవస్థలు పడుతున్నారని, కొత్తగూడెం నుండి పాల్వంచ మీదుగా భద్రాచలం వెళ్ళే రోడ్డు ఎత్తుపల్లాలతో ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తదితర సమస్యలపై వినతిలో పేర్కొన్నారు.

### రుణమాఫీకై వ్యవసాయ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి

పాల్వంచ, ఆగస్టు 27 ( జనంసాక్షి) :
ప్రభుత్వ నిబంధనలకు లోబడి రుణమాఫీ కానీ రైతులు తిరిగి తమకున్న అర్హతలతో వ్యవసాయ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పాత ఆర్‌డిఓ కార్యాలయ ఆవరణలో గల వ్యవసాయశాఖ కార్యాలయాన్ని మంగళవారం కొత్వాల సందర్శించారు. ఈ సందర్భంగా రుణమాఫీ కానీ రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకాన్ని, రైతు కుటుంబ వివరాల కోసం రేషన్ కార్డు లేని వారు తమ ఆధార్ కార్డుల వివరాలు, రూ.2 లక్షల రూపాయలు అప్పు దాటినా రైతులు ఎక్కువ రుణం చెల్లిస్తే, వారికి 2 లక్షల రుణమాఫీ వస్తుందన్నారు. రైతులు ఈ నెల 30 తేదీ వరకు వ్యవసాయశాఖ కార్యాలయంలో రుణమాఫీకై దరఖాస్తు చేసుకోవచ్చని కొత్వాల అన్నారు. రైతులకు సందేహాలు ఏమైనా ఉంటే వ్యవసాయ అధికారులకు సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ శాంతి, మాజీ జెడ్పీటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, వసుమల్ల సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సూక్ష్మ తరహా పరిశ్రమల ఏర్పాటుకు గిరిజన మహిళలకు ఐటీడీఏ చేయూత..

### - ఐటీడీఏ పీవో రాహుల్..



బూర్గంపహాడ్ ఆగష్టు 27 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- గిరిజన మహిళలు సొసైటీగా ఏర్పడి సూక్ష్మ చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు జీవనోపాధి పెంపొందించుకోవాలంటే ఐటీడీఏ సహకారం వారికి తప్పకుండా ఉంటుందని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మోరంపల్లి బంజర్ లో ఎంఎస్ఎంఈ యూనిట్ ద్వారా జైజగదాంబ మేరమ్మ యాడి రెడిమేడ్ గవర్నమెంట్ మగ్గం కేంద్రాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. 8 మంది మహిళలు సొసైటీగా ఏర్పడి కుట్టుశిక్షణ తీసుకుని వివిధ రకాల డిజైనింగ్, కుటుంబాల్లో సభ్యులకు పనికివచ్చే బట్టలు, ఎంబ్రైడరీ, జిగ్జాగ్, కుట్లు, అల్లికలు, డిజైనింగ్, మగ్గం ద్వారా బట్టలు తయారుచేసి చుట్టుపక్కల గ్రామాల్లో అమ్మకాలు జరిపి జీవనోపాధి పొందడం అభినందనీయమన్నారు. ఈ పరిశ్రమ స్థాపించడానికి యూనిట్ ధర రూ.27.70లక్షలు అయిందని, రూ.16.62 లక్షలు సబ్సిడీ లభించిందని, సెల్ఫ్ కంట్రిబ్యూషన్ కింద రూ.2.77 లక్షలు కట్టి మిగిలినవి బ్యాంకు ద్వారా రుణం తీసుకుని ఈ పరిశ్రమను నెలకొల్పడం వారి కృషికి నిదర్శనమన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని గిరిజన మహిళలు మగ్గం వర్క్ లో శిక్షణ తీసుకోవడానికి ముందుకు వస్తే తప్పక శిక్షణ అందించి సొంతంగా ఎంఎస్ఎంఈ యూనిట్ ద్వారా వారికి నచ్చిన పరిశ్రమలు అందించడానికి ఐటీడీఏ కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎస్వో భాస్కర్, ఐకేపీ ఏపీఎం, రామ్ కుమార్, మగ్గం కేంద్రం యజమానురాలు తానుబాయ్, మహిళలు పాల్గొన్నారు.

## రుణమాఫీకి కుటుంబ సభ్యుల నిర్ధారణ

### ఇల్లందు వ్యవసాయ సంచాలకులు లాల్ చంద్





టేకులపల్లి, ఆగస్టు 27 (జనం సాక్షి):
రుణమాఫీలో ప్రస్తుతానికి కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయడానికి ఒక ప్రత్యేక యాప్ ఇవ్వడం జరిగిందని, ఆ యాప్ లో కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, ఆ కుటుంబ సభ్యులతో వ్యవసాయ అధికారి ఫోటో దిగి నమోదు చేయడం జరుగుతుందని, అందుకు రైతులందరూ సహకరించాలని ఇల్లందు వ్యవసాయ సంచాలకులు జి లాల్ చంద్ రైతులను కోరారు. మంగళవారం ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులో గల రైతు వేదికలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమానికి ఆయన హాజరై రైతులకు సూచనలు చేశారు. ఈ నమోదు కార్యక్రమానికి బ్యాంకులవారీగా మండలంలో 690 మంది రైతులు యాప్ లో రుణాలు కలిగిన రైతుల పేర్లు ఉన్నాయని, వీటిని గ్రామాల వారీగా షెడ్యూల్ ప్రకారం నమోదు చేయాల్సి ఉందన్నారు. ఈ నమోదు కార్యక్రమంలో రైతులు సహకరించాలనికోరారు. ఈ రైతు నేస్తం కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ఎన్ అన్నపూర్ణ, వ్యవసాయ విస్తరణాధికారులు విశాల, ప్రవీణ్, శ్రావణి, భాగ్యశ్రీ, రమేష్, రైతులు పాల్గొన్నారు.